క్లుప్తంగా

చిట్టిప్రోలు యాదగిరికి మాజీ మంత్రి పరామర్శ



యాదగిరిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే.

హాలియా : జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి మాతృమూర్తి చిట్టిప్రోలు రాములమ్మ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, బీజేపీ రాష్ట్ర నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి బుధవారం హాలియా పట్టణంలో బాధిత నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా చిట్టిప్రోలు రాములమ్మ చిత్రపటానికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పూలవేసి నివాళులర్పించారు. పరార్శించిన వారిలో ఎంపీపీలు పేర్ల సుమతిపురుషోత్తం, ఆంగోతు భగవాన్‌నాయక్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్‌రెడ్డి, కేవీ రామారావు, పెద్దిరాజు, హాలియా మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, కౌన్సిలర్ వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు సతీష్‌రెడ్డి, సైదులు, రాంబాబు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల భిక్షాటన



భిక్షాటన చేస్తున్న ఆటో డ్రైవర్లు

మిర్యాలగూడ టౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డామంటూ బుధవారం వారు పట్టణంలో భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా డ్రైవర్ల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మొహ్మద్ నాజర్ అలీ మిర్జా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫర్వేజ్, శ్రీను, సైదులు, కాశయ్య, శ్రీను, ఇస్మాయిల్, జానీ, మౌళి, అమీరు, సోహెల్, సీరాజ్, కోటేష్, కోటిరెడ్డి, విజయ్, సైదాచారి, శ్రీకాంత్, మధు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం



దాతలను సన్మానిస్తున్న మాలధారులు

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణానికి చెందిన బూడిద కవిత శ్రీనివాస్ దంపతుల సహకారంతో అయ్యప్ప మాలధారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముదు అన్నదాత దంపతులను అయ్యప్ప మాలధారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి చిట్టెడి ప్రభాకర్ రెడ్డి, భూతరాజు సత్తయ్య, గోపి, చెనగోని గణేశ్, జయ శంకర్, శ్రీను, అయ్యప్ప మాలాదారులు తదితరులు పాల్గొన్నారు.

హిందీ ఉపాధ్యాయుడిని నియమించాలని వినతి



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

వేములపల్లి : మండలంలోని సల్కునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ బోధించడానికి ఉపాధ్యాయుడిని నియమించాలని పలువురు గ్రామస్తులు బుధవారం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మరో రెండు నెలల్లో పదో తరగతి పరీక్షలు ఉండగా విద్యార్థులకు హిందీ సబ్జెక్టు బోధించడానికి ఉపాధ్యాయుడు లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి స్కోరు సాధించడానికి హిందీ సబ్జెక్ట్ విద్యార్థులకు ఎంతో ముఖ్యమని కానీ హిందీ సబ్జెక్ట్‌ను బోధించడానికి ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థుల పరిస్థితి ఏంటని పలువురు ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సల్కునూరు పాఠశాలలో హిందీ సబ్జెక్ట్ ఉపాధ్యాయుడిని బోధించి విద్యార్థుల ఇబ్బందులు తీర్చాలని కోరుతున్నారు.

స్ఫూర్తి ప్రదాత.. సావిత్రీబాయి పూలే

మిర్యాలగూడ : భారతదేశపు మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రీబాయిపూలే 193వ జయంతిని దామరచర్లలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, దామరచర్ల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ శ్రీదేవి, నాయకులు సయ్యద్‌ఖాదర్‌అలీ, షేక్ మాజిద్, నాగేశ్వర్‌రావు, స్వాతి, ఉపాధాయయులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం పట్టణంలో కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ టి.వెంకటరమణ, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ రాంరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నర్సింగ్ కోటయ్య, నరేందర్‌రెడ్డి, అధ్యాపకులు ఎస్ సునంద, సీపీఐ నాయకులు వస్కుల మట్టయ్య, సైదమ్మ, కాశీ, గోపీ, ఆమని, సుకన్య, ప్రవలిక, భరత్ తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయిపూలే 193వ జయంతిని సందర్భంగా మండలంలోని రావులపెంట జెడ్పీ హెస్ఎస్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం మాలి జగన్‌మోహన్, బీసీటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లమేకల వెంకయ్య, ఉపాధ్యాయులు వినోద్‌కుమార్, అమరేందర్‌రెడ్డి, కృష్ణయ్య, శ్రీధర్‌కుమార్, చైతన్యలత, కోటయ్య, నాగలక్ష్మీ పాల్గొన్నారు.



మిర్యాలగూడ అర్బన్ : కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రీబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లెక్చరర్లు



మిర్యాలగూడ టౌన్ : బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

మిర్యాలగూడ టౌన్ : భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రీబాయిపూలే జయంతిని మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బకల్‌వాడీ పాఠశాలలో, గ్రంథాలయంలో, కేవీపీఎస్ ఆధ్వర్యంలో వినోభానగర్‌లో, పీడీఎస్‌యూ, టీఎస్‌యూ, ఏఐకేఎంఎస్, బీసీ యువజన సంఘం, బీసీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో బకల్‌వాడీ పాఠశాల హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే మాలమహానాడు జాతీయ నాయకులు మండ్లగిరి కాంతయ్య, కేవీపీఎస్ నాయకులు కొడిరెక్క మల్లయ్య, పీడీఎస్‌యూ నాయకులు ఇందూరు సాగర్, టీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు కొండేటి మురళి, ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు జ్వాల వెంకటేశ్వర్లు, బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, నాయకులు శ్రీను, నర్సింహ, మురళి, నరేష్, గంగాధర్, రాంమోహన్, మమత, అరుణ, జ్యోతి, రేణుక, బీసీ సంక్షేమ సంఘం మహిళా జిల్లా కార్యదర్శి బంటు కవిత నాయకులు కర్నాటి శివరామకృష్ణ, గుణగంటి వెంకన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

హాలియా : అనుముల మండలంలోని చల్మారెడ్డి గూడెం జెడ్పీహెచ్ఎస్‌లో సామాజిక సంస్కర్త, భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసా వెంకన్న ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమృతయ్య, పల్‌రెడ్డి నిర్మల, మందా సైదులురావు గౌతమ్, తుమ్మకొమ్మ రామకృష్ణ, వడ్త్యా సునిత, గార్లపాటి శ్యామలాదేవి, తీగల మల్లిఖార్జున్, యాదగిరి పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక మహాత్మాజ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయంలో ఉపాధ్యాయులు సావిత్రీబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపాల్ రజనీకాంత్, ఏటీపీ రమేశ్, పాల్గొన్నారు.



మిర్యాలగూడ టౌన్ : పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో..

డిండి : మండ ల కేంద్రంలోని దొంతినేని నరసింహరావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఏబీవీపీ డిండి శాఖ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్తీక్, సన్నిబాయి, అక్షయ్, అభి, అజయ్, సంతోష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు



మిర్యాలగూడ టౌన్ : బకల్‌వాడీ పాఠశాలలో సావిత్రీబాయి వేషధారణలో విద్యార్థిని, చిత్రంలో టీచర్లు



హాలియా : చల్మారెడ్డిగూడెంలో..



వేములపల్లి : రావులపెంట జెడ్పీహెచ్ఎస్‌లో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



డిండి : సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు



నాగార్జున సాగర్ : నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



మిర్యాలగూడ టౌన్ : కేవీపీఎస్ ఆధ్వర్యంలో..

దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి కృషి

పెద్దఅడిశర్లపల్లి : దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా తొలిసారి మండలానికి వచ్చిన ఆయన బుధవారం పెద్దఅడిశర్లపల్లి మండలంలోని కోదండాపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న నక్కలగండి, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులు పూర్తిలు పూర్తి చేసి నియోజకవర్గంలో సాగునీటిని అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ శోభారాణిఏవిరెడ్డి, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితానర్సింహా, దేవేందర్‌నాయక్, జాల నర్సింహారెడ్డి, జాన్‌యాదవ్, దూదిపాల వేషాధర్‌రెడ్డి, ఎంపీటీసీలు మధుసూదన్‌రెడ్డి, నారాయణ, కలమ్మ కర్ణయ్య, ఎల్లయ్య, జగన్‌మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విజయలక్ష్మి, వెంకటేశ్వర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రుక్మారెడ్డి, పాండునాయక్, కొర్ర రాంసింగ్ నాయక్, అంజిరెడ్డి తదితరులున్నారు.



వేంకటేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



చింతపల్లి : ఎంఈఓ కార్యాలయంలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

చింతపల్లి : తెలంగాణ టీఎస్ యూటీఎఫ్ 2024 క్యాలెండర్‌ను బుధవారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ గురువారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి కోట్ల యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని కోరారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ, కార్యదర్శి ఏడుకొండలు, హనుమంతు, ఆనంద్‌బాబు, స్వరాజ్యలక్ష్మి, రేణుక, అనూష, అశ్విని, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలో టీఎస్‌యూటీఎఫ్ నూతన క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పులి సత్యనారాయణ, శ్యాం కుమార్, కోశాధికారి తోట చంద్రశేఖర్, మునీశ్వరీ, సతీష్, అబ్బాస్ అలి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతల పంపిణీ

వేములపల్లి : అయోధ్య అక్షింతలను బుధవారం మండలంలోని శెట్టిపాలెంకు చేరుకోగా గ్రామస్తులు ఊరేగింపు నిర్వహించి గ్రామ సంయోజక్ బంటు వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మజ్జిగపు పద్మసుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ పల్లా వీరయ్య, బీజేపీ నాయకులు పెదమాం భరత్, వెంకన్న, మట్టయ్య, ఉపేందర్, ప్రసాద్, రాము, మహేష్ పాల్గొన్నారు.

అక్షింతల ఊరేగింపు

అడవిదేవులపల్లి : మండల కేంద్రానికి బుధవారం అయోధ్య రామాలయం నుంచి తలంబ్రాలు చేరాయి. ఈ అక్షింతల ఊరేగింపు నిర్వహించి ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూరాకుల రవీందర్, చింతల పరమేశ్వర్, మధు, రమేష్, పకీరయ్య తదితరులున్నారు.

చింతపల్లి : మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్రస్వామి అక్షింతలు బుధవారం గడప గడపకు పంపిణీ చేశారు. రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి గ్రామంలోని గడపగడపకు తిరుగుతూ ప్రజలకు అక్షింతలు అందజేశారు. జనవరి 22న అయోధ్యలో శ్రీరామచంద్రుడి దేవాలయ ప్రారంభోత్సవాన్ని పండుగగా జరుపుకోవాలని కోరారు. స్థానిక సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, కొరిమిశెట్టి వెంకటయ్య, సత్యనారాయణ, చనమోని రాములు, ప్రదీప్‌కుమార్, ఆంజనేయులు, మధు, సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



అడవిదేవులపల్లి : ఇంటింటికీ అక్షింతలు పంపిణీ చేస్తున్న నాయకులు

ప్రజాపాలనతో సమస్యలు పరిష్కారం

మిర్యాలగూడ : ప్రజాపాలన ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) అన్నారు. బుధవారం దామరచర్ల మండలంలోని కొత్తపేటతండా, కెతావత్‌తండా, వీర్లపాలెం, తాళ్ల వీరప్పగూడెం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, ఎంపీపీ నందినిరవితేజ, నాయకులు స్కైలాబ్ నాయక్, బెజ్జం సాయి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కారం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించనున్నట్లు ఎమ్మెల్యే బీఎల్ఆర్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలంలోని కిష్టాపురం, అన్నారం, వేములపల్లి మండలంలోని సల్కునూరు గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా పథకాలు అందిస్తాం

హాలియా : అర్హులైన ప్రజలందరికీ నిష్పక్షపాతంగా ఆరు గ్యారంటీల పథకాలను అందిస్తామని ఎంపీడీఓ లక్ష్మి అన్నారు. బుధవారం అనుముల మండలంలోని యాచారం, కొర్రివేనిగూడెం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమం వారు పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన దరఖాస్తు పత్రాలను అన్నీ కేంద్రాల్లో అందుబాటులో ఉంచామన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, రాములు ఉన్నారు.

త్రిపురారం : ప్రభుత్వ సహకారాన్ని సద్వినయోగం చేసుకోవాలని ఎంపీపీ అనుముల పాండమ్మ, జెడ్పీటీసీ ధనావత్ భారతీ అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని అప్పలమ్మ గూడెం, పలుగు తండా, బడాయి గడ్డ, కంపాసాగర్ గ్రామాల్లో అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల కార్యక్రమాన్ని ప్రాంరంభించి అధికారులతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అప్పలమ్మగూడెం సర్పంచ్ సుశీల్ నాయక్, మండల అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రామ సభలు

చింతపల్లి : ప్రజాపాలనలో భాగంగా మండలంలోని హోమంతాలపల్లి, హరిజనాపురం, పోలేపల్లి రాంనగర్, గొడుకొండ్ల గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. హోమంతాలపల్లిలో 504, హరిజనాపురంలో 219, పోలేపల్లిరాంనగర్ 479, గొడుకొండ్ల 105 దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని, ఆర్ఐ యాదయ్య, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పైలాన్‌లో ప్రజాపాలన

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలో ప్రజాపాలనలో భాగంగా పైలాన్‌కాలనీలో ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారి నుండి బుధవారం అధికారులు దరఖాస్తులు తీసుకున్నారు. దరఖాస్తులు ఇప్పుడే ఇవ్వాలని ఏమీలేదని స్థానికంగా అందుబాటులో లేనివారు తర్వాత కూడా ఇవొచ్చని తెలిపారు. నిత్యం వందల సంఖ్యలో దరఖాస్తులు వస్తూనే ఉన్నాయి.



మిర్యాలగూడ : ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్



చింతపల్లి : గొడుకొండ్లలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్

దరఖాస్తు చేసుకోవాలి

డిండి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా పాలనలో భాగంగా అభయహస్తానికి అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ డ్యానియల్ ప్రజలకు సూచించారు. బుధవారం మండలంలోని వాంతిగూడెంలో స్వీకరించిన దరఖాస్తులను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇందిరా బాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ తూం శేఖర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలకు సంబంధించి గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ బాలరాజు రెడ్డి, తహసీల్దార్ దివ్యారెడ్డిలు కోరారు. బుధవారం మండలంలోని చింతకుంట్ల, గాజీనగర్, రాము నిగుండ్ల తండా గ్రామపంచాయతీల్లో ప్రజల నుంచి దరఖాస్తు స్వీకరించారు. మొత్తం 1154 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ బాలరాజురెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

చందంపేట : ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలని చందంపేట ఎంపీపీ నూన్సావత్ పార్వతి అన్నారు. బుధవారం మండలంలోని గన్నెర్లపల్లి, కాట్రావత్‌తండా, పాత కంబాలపల్లి గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. గన్నెర్లపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాములు, జెడ్పీటీసీ బుజ్జి లచ్చిరాం, ఎంపీటీసీ రజిత, పాల్గొన్నారు.

నిడమనూరు : మండలంలోని వేంపాడ్‌లో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య పాల్గొన్నారు. స్థానికుల నుంచి ఆయన దరఖాస్తులను స్వీకరించారు. మండలంలోని వేంపాడ్, శాఖపురం, రేగుల గడ్డ, గుంటిపెల్లి గ్రామాల్లో ప్రజాపాలనలో భాగంగా అభయహస్తం గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రంలో ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, తహసీల్దార్ కృష్ణయ్య, సర్పంచ్‌లు స్వాతి, పరిమళ, రాములు, నాయకులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండలంలోని భీమనపల్లి, కలవ్లపాలెం, ఇసుకబావిగూడెం, సీత్యాతండాల్లో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అభయహస్తం గ్యారంటీ దరఖాస్తులు బుధవారం స్వీకరించారు. ఆయా గ్రామాల్లో తహసీల్దార్ జమీరొద్దీన్, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, ఎంపీఓ రవికుమార్ గ్రామసభలు సజావుగా జరిగేలా చూశారు. నాలుగు గ్రామాల నుంచి 1206 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీవిద్యరాజు, సర్పంచులు గడ్డమీది సైదులు, నిమ్మల గోవిందమ్మ, మేకల లింగమ్మ, సుధాకర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ కుర్ర సేవియానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని చిట్యాల గ్రామంలో జరిగి ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహ్మద్ షరీఫ్, గ్రామ సర్పంచ్ బొమ్మరబోయి నాగేంద్ర, సీనియర్ అసిస్టెంట్ అమీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.



డిండి : శాంతిగుడెంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఇన్‌చార్జ్ ఎంపీడీఓ డానియల్



త్రిపురారం : అప్పలమ్మగూడెంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ పాండమ్మ

రైతులను దేవుళ్లుగా భావించాలి

మిర్యాలగూడ : ఆరుగాలం కష్టించి దేశానికి అన్నం పెడుతున్న రైతులను అధికారులు దేవుళ్లుగా భావించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండల పరిధిలోని వ్యవసాయ మార్కెట్‌లో తెలంగాణ వ్యవసాయ మార్కెట్ సెంట్రల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రర్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహారెడ్డి, ఎండీ.ముక్రం, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.మధుబాబు, ఉమామహేశ్వర్‌రావు, కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్‌నాయక్, రవితేజ, నాగునాయక్, మహేందర్‌రెడ్డి, దైద సైదులు, రవి తదితరులు పాల్గొన్నారు.

కట్టా జానమ్మకు పలువురి నివాళి



జానమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దేవులపల్లి అమర్, తదితరులు

మాడుగులపల్లి : సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) మాజీ కమిషనర్ కట్టా శేఖర్‌రెడ్డి మాతృమూర్తి కట్టా జానమ్మ(95) ఇటీవల మృతి చెందారు. మండల కేంద్రంలో బుధవారం ఆమె దశదిన కర్మ నిర్వహించారు. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, తెలంగాణ ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, ఏపీ ప్రభుత్వ సలహాదారు దేవులపల్లి అమర్‌తోపాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు హాజరై జానమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శేఖర్‌రెడ్డితోపాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. తిప్పర్తి జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, జూలకంటి రాజేందర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, కట్టా మధుసూదన్‌రెడ్డి, చల్లా సైదిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, పలువురు స్థానిక నాయకులు శేఖర్‌రెడ్డిని పరామర్శించిన వారిలో ఉన్నారు.

పాఠశాలకు మైక్ బహూకరణ

చందంపేట : చందంపేట మండలంలోని పోలేపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు ఎస్ఎంసీ చైర్మన్ కొమ్ము వెంకటయ్య, తన ఆర్థిక సహకారంతో బుధవారం మైక్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేశ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, విజయ్, పద్మశ్రీ, మధు, ఫర్హిన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.